# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 27 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 56 | పేజీలు 10 | వెల : 6/-


## పేదల ఇళ్లను కూల్చే హక్కు ప్రభుత్వానికి లేదు

**జీహెచ్ఎంసీ అనుమతులను 'హైడ్రా' తప్పు పడుతుందా?**

**సీఎంరేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పేదలు జీవిత కాల సంపాదనతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలు ఇచ్చిన అనుమతులు తప్పని 'హైడ్రా' ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. ఒక సంస్థ అనుమతులిస్తే.. కొత్తగా మరో సంస్థను ఏర్పాటు చేసి, అక్రమమంటూ కూలగొట్టడం ఎంతవరకు సమంజసం? అని నిలదీశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేశారని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వాలైనా పేదలకు ఇళ్లు, రోడ్లు, భవనాలు, బ్యారేజీలు, బ్రిడ్జిలు, ఆస్పత్రులు, విద్యాసంస్థలను నిర్మిస్తాయని, ఈ సర్కారు హైడ్రా పేరుతో.. నిర్మాణాలను తొలగిస్తూ ఏకపక్షంగా వెళ్తోందని తప్పుబట్టారు. హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో బాధితులు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలు, మేధావుల ఆలోచనలు, మీడియా ద్వారా తెలుసుకున్న అంశాలతో కిషన్‌రెడ్డి గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. పేదల ఆందోళన, ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. పైగా హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పించడాన్ని తప్పుబట్టారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. దీన్ని సాకుగా చూపి, మౌలిక వసతుల కల్పనకు డబ్బుల్లేవంటున్నారు. అక్రమ కట్టడాల పేరిట ఇళ్లను కూల్చివేస్తున్నారు. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను మేం సమర్థించం. అయితే, వాటిపై తీసుకునే చర్యలు న్యాయబద్ధంగా, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలి. ముఖ్యంగా.. పేద, మధ్య తరగతి ప్రజల విషయంలో వీటి ఆధారంగానే పని చేయాలి" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తప్పుడు లేఅవుట్‌లతో మభ్యపెట్టి, పెట్టుబడులు పెట్టించి స్థలాలు, ఫ్లాట్లు



అమ్మినవారిని కూడా బాధ్యులను చేసేలా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. పేదలపై ప్రతాపం చూపకుండా హైడ్రా తొలుత వారితో మాట్లాడాలన్నారు. ఇతర భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

## రాజీనామా చేయను, ఏ తప్పూ చేయలేదు

**సిఎం సిద్ధరామయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తాను రాజీనామా చేయబోనని గురువారం పునరుద్ఘాటించారు. మైసూరు పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎంయుడిఎ ముడా) తన భార్యకు 14 స్థలాలు కేటాయించడంలో ఎటువంటి తప్పూ జరగలేదని సిద్ధరామయ్య మళ్లీ స్పష్టం చేశారు. తనపై ఆరోపణలను 'బిజెపి కుట్ర'గా సిద్ధరామయ్య పేర్కొంటూ, తాను న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. ముడా స్థలం కేటాయింపు 'కుంభకోణం'లో ముఖ్యమంత్రిపై మైసూరులోని లోకాయుక్త పోలీసులు దర్యాప్తు జరపాలని బెంగళూరులోని ఒక ప్రత్యేక న్యాయస్థానం బుధవారం ఆదేశించడంతో ఆయనపై ఒక ఎఫ్ఐఆర్ నమోదుకు వేదిక సిద్ధం చేసినట్లు అయింది. సిద్ధరామయ్య పదవికి రాజీనామా చేసే అవకాశం లేదని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు

మిగతా 10లో..

# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు

**క్యాన్సర్‌ను అత్యవసరంగా ఎదుర్కోవాలి**

**లాభాలార్జించే సర్కారు కాదు**

**ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం : సీఎం రేవంత్‌రెడ్డి**

**దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన ముఖ్యమంత్రి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేం దుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ విద్యానగర్‌లో దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. వీలైనంత మేరకు ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సిన అవసరముందని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ డాక్టర్లు ఉండరనీ, ప్రతిసారి అనేక పరీక్షలు చేస్తే తప్ప వైద్యం అందించలేని పరిస్థితిని వైద్యులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి సంబంధించిన డాటాతో ఒక్కొక్కరికి విడివిడిగా హెల్త్ ప్రొఫైల్ రూపొందించనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్‌ను డిజిటలైజ్ చేసి ఈ హెల్త్ కార్డుల్లో గతంలో వారు తీసుకున్న చికిత్స వివరాలను పొందుపర్చనున్నట్టు తెలిపారు. దీంతో అత్యవసర పరిస్థితితో పాటు ఎప్పుడు ఏ డాక్టర్ దగ్గరికి చికిత్స కోసం వెళ్లినా ఆ పేషంట్ గత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వేగంగా చికిత్స అందించడం సులభమవుతుందని సీఎం వివరించారు. ప్రభుత్వపరం గా తాము విధానాలను రూపొందించగలుగుతామని చెప్పారు. అయితే ఆ విధానాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. ఈ రూపకల్పనలో దుర్గాబారు దేశ్‌ముఖ్ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్ క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం త్వరలోనే స్వచ్ఛంద సంస్థలతో సహకారం తీసుకుంటామని తెలిపారు. ఎన్జీవోలతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలు స్వీకరిస్తామనీ, వారిని భాగస్వాములను చేసుకుంటామని చెప్పారు. దీంతో తక్కువ రోజుల్లో ఎక్కువ సమాచారాన్ని సేకరించగలుగుతామ న్నారు. క్యాన్సర్ మహమ్మారిని అరికట్టేందుకు తక్షణం దృష్టి సారించాల్సిన అసరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తనకు తెలిసిన ఒక పాత్రికేయుడు క్యాన్సర్ బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. తమను సంప్రదించిన తర్వాత చికిత్స కోసం తగిన సాయం చేద్దామనుకునేలోపు మరణించడం కలచివేసిందని విచారం వ్యక్తం చేశారు. ఈ మహమ్మరిని పాలద్రోలేందుకు ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు కలిసికట్టుగా పోరాడుదామని

మిగతా 10లో..

## సిఎం పదవిని ఎవరూ ఆశించడం లేదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మైసూరు పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) స్థలాల కేటాయింపు కేసులో ముఖ్యమంత్రి సిద్దరామయ్య లోకాయుక్త దర్యాప్తును ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి కోసం తమ పార్టీ నాయకుడు ఎవరూ పోటీ పడడం లేదని కర్నాటక ఉప ముఖ్యమంత్రి, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెలిపారు. సిద్దరామయ్య రాజీనామా చేసే అవకాశం లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. గురువారం నాడిక్కడ ఆయన మాట్లాడుతూ సిద్దరామయ్య రాజీనామా కోసం డిమాండు చేసే ప్రశ్నే రాదని చెప్పారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా జరిగిన రాజకీయ కుట్రగా ఈ కేసును ఆయన అభివర్ణించారు. ఆ కేసులో బలం లేదని, ప్రతిపక్ష బిజెపి రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. తామంతా ఐక్యంగా ఉన్నామని, సిద్దరామయ్యకు తామంతా మద్దతు తెలియచేస్తున్నామని శివకుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి పదవి కోసం కొందరు కాంగ్రెస్ నాయకులు పోటీపడుతున్నట్లు వస్తున్న వార్తల గురించి ప్రశ్నించగా ఉపముఖ్యమంత్రిగా ఉన్న తానే ఆ పదవిని ఆశించనప్పుడు ఇతరులు ఆశించే అవకాశం ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.






# ఫార్మాసిటీ రద్దు వెనుక కోట్ల భూ కుంభకోణం

**సీఎం అన్నదమ్ములకు దోచిపెట్టే కుట్ర**

**భూదందా కోసమే రకరకాల సిటీల పేర్లు.. కోర్టులను తప్పుదోవ పట్టిస్తే సహించం : కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల భూ కుంభకోణం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్య మంత్రి తన అన్నదమ్ములకు వేల కోట్లు దోచిపెట్టేందుకు ఈ భూమాయ కుట్ర చేస్తున్నాడంటూ విమర్శించారు. హైదరాబాద్ ఫార్మాసిటీ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలనే కాకుండా.. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వానికి శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేసి రైతులకు



భూమిని తిరిగి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మా సిటీని రద్దుచేస్తున్నామని, ఆ స్థానంలో ఫార్మా విలేజీలు, ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని అసెంబ్లీతోపాటు అనేక వేదికలపై ప్రకటించిందని గుర్తుచేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
27-09-2024


## చాకలి ఐలమ్మ జయంతి

### విశ్రాంతి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన రహీం షరీఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం. నిజాం పాలనకు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఒక అసమాన్య ధైర్యవంతురాలు అయిన చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) పేరు తెలంగాణలో తెలియని మనుషులు ఉండరు. ఆమె పోరాటపటిమ, తెగువ యావత్ దేశానికి స్ఫూర్తిదాయకం. పేద కుటుంబంలో జన్మించి ఆమె సాగించిన పోరాటం, ధైర్యం, తెగువ అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తిదాయకం. ఆమె భూమి కోసం, దొరల పెత్తనాన్ని ధిక్కరించి, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత 129 వ జయంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపూరం మండలం కేంద్రానికి చెందిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎండీ రహీం షరీఫ్ ఆధ్వర్యంలో నారాయణపురంలో ప్రధానోపాధ్యయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తర్వాత కూడా విద్యార్థులకు తనకు సమయం దొరికినప్పుడల్లా పాటశాల కి వెళ్లి విద్యా బోధనలు చెపుతున్న బాలాగోని యాదయ్య దంపతులకు మరియు కుర్మ కొత్తగూడెం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు రాచకొండ చంద్రయ్య దంపతులకు శాలువలు కప్పి తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదం అందచేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,జనగాం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి,భువనగిరి ఫెరోజ్ భాయ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## భావి తరాలకు ఆదర్శం వీరనారి ఐలమ్మ

### వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ జగన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలక రాజు లక్ష్మయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ. ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికింది. ఎందరికో ప్రేరణగా స్ఫూర్తిగా నిలిచి ఉ ద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసింది. నీ బాంచన్ కాలు మొక్కుతా అనే బలహీనుల చేత బందూకులు పట్టించిన తల్లి ఐలమ్మ అని అన్నారు. నేటి సమాజం ఆమె స్ఫూర్తితో పనిచేయాలని రావాల్సిన హక్కులకై ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో రజక సంఘ జిల్లా నాయకులు ఉప్పల ఆంజనేయులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు, ఏపూరి వెంకటేష్, గ్రామ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, కుమ్మర కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, వివేకానంద మాజీ అధ్యక్షులు రసాల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు రహీం షరీఫ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్ పెల్లి శివాజీ, కాంగ్రెస్ నాయకులు అందె యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు చిలివేరు బుగ్గ రాములు, బిజెపి నాయకులు గోల్లూరి యాదగిరి,పాశం కృష్ణ, ఏర్పుల సుదర్శన్,ఎస్టీ సెల్ నాయకులు రమేష్ నాయక్, పాలకూర సతీష్,చంద్రకాంత్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి.జీ.వో ఎం.ఎస్ 81 %ఉ% 85 ప్రకారం 3797 మంది 61 స , పైబడిన వీఆర్ఏల వారసులకు వెంటనే ఉద్యోగాలుకల్పించాలని కోరుతూ

జీ.వో. 81, 85 వచ్చినప్పటినుండి ఇప్పటివరకు 61 పైబడిన విఆర్ఏలు 265 మంది మరణించారు అలాగ్టేమంది 25 మంది వారసులు కూడా మరణించారు గత 14 నెలలుగా 20,555 మంది వీఆర్ఏలు చేయవలసిన విధులను 3797 మంది మాత్రమే నిర్వర్తిస్తున్నారు రాష్ట్రంలోగల 3797 మంది 61 సం,, సంవత్సరాలు పైబడినవీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులుఇవ్వనందువలన మా యొక్క కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగం ఆగొమ్యగొచరంగా మారింది మరియు మానసికంగా కూడా ఎంతో మంది కృంగిపోతున్నారు మా యందు దయ తలచిమా మా 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు జీవో నెంబర్ 81, 85 ప్రకారం నియామక ఉత్తర్వులు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాల్సింది గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరుతు యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం తాసిల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కందుల వెంకట్ సాయి అనిమల్ల రాములు షైక్ అమీరా పాల్గొనడం జరిగింది

## సర్వేల్ గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణం

### మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో13 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నా సొంత గ్రామానికి జిల్లా పరిషత్ 13 లక్షల నిధులు రావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్, గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, వేముల శంకర్ రెడ్డి, చిలకరాజు రాజు, కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు సుక్క స్వామి, కట్టెల రమ్య బాలకృష్ణ, చెర్ల మహేష్, చెరుకు నరేష్, భాజా అంజయ్య, గుండె రాజేష్, చిలక రాజు విజయ్, గాదరి శంకరయ్య, వరికుప్పల యాదయ్య, బోల్లమల్ల సత్యనారాయణ, ఎస్.కె చిన్న బాబా,కరాబర్ ఈశ్వర్, వెల్లంకి సాయి, ఎస్.కె ఎజాస్, వద్దేపల్లి రాజు ,కొలను మల్లేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు మండల సర్వసభ్య సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

పిఆర్టియు చింతకాని మండల సర్వసభ్య సమావేశంలో విజయభాస్కర్ ని అధ్యక్షులుగా బి. ప్రభాకర్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వై.వి) ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, రెబ్బ శ్రీనివాసరావు , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అర్. బ్రహ్మారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అమృత్ కుమార్, డివి, హుస్సేన్, మండల మాజీ అధ్యక్షులు రహీముద్దీన్, రమణారావు , బాద్యులు సీతారామారావు,కృష్ణారావు బాబురావు, శ్రీనివాసరావు నాగేశ్వరరావు,నోబెల్,సురేష్, ప్రభాకర్,దుర్గారావు,వెంకన్న, బాబురావు మరియు చింతకాని మండల పిఆర్ టి యు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

## భూమి పూజ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ గ్రామంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్పి కోటర్స్ లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్న శుభ సందర్భంగా అమ్మవారి స్టేజి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి రమణ శర్మతో పాటు, గ్రామ పెద్దలు, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

### కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం


టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ(బిజెపి)జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పై కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగతంగా విమర్శలు చేయడం మానుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్లి రాకేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, నస్పూర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి లు సూచించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముందుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పై కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సేవే ధ్యేయంగా ఆయన జిల్లాలో పనిచేస్తున్నారని, జిల్లాలో బిజెపి పార్టీకి, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ కు ఎనలేని ఆదరణ, అభిమానం పెరిగిందని, అది మింగుడు పడకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ పై వ్యక్తిగతంగా ఆరోపణ చేస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి రాగా నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ నాయకులు అనేక హామీలు ప్రజలకు ఇచ్చి ఓట్లు దండుకున్నారని, గెలిచాక ఆ హామీలను మరిచిపోయి, ప్రజల ఆలోచనలు మళ్ళించడం కోసమే బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ను విమర్శించడమే అజెండాగా పెట్టుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నారని ఎద్దేవా



చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రతిపక్ష హోదాలో అధికారపక్షాన్ని నిలదీసే బాధ్యత ప్రజలు తమకి ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్య ఆరోపణలు, విమర్శలు మానుకొని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చడమే ఎజెండాగా పెట్టుకొని, పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగపల్లి వెంకటేశ్వరరావు, ముదాం మల్లేష్, బింగి ప్రవీణ్, రాకేష్ రైన్వా,రెడ్డిమల్ల అశోక్, సదానందం, కాశెట్టి నాగేశ్వరరావు, నాగుల రాజన్న, పచ్చ వెంకటేశ్వర్లు, బోయిని దేవేందర్, ఆర్నకొండ శ్రీనివాస్, గాజుల ప్రభాకర్, పురెల్ల రాజమౌళి, జాడి నరేందర్, చిరంజీవి, ఎల్కపల్లి పవన్, యాదగిరి సురేష్, బూర్ల అజయ్, రవీందర్, మెందు తిరుపతి, మధు రైన్వా లు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితుల సహాయ నిధి రూ.30వేలు



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో ఖమ్మం వరద బాధితులు సహాయ నిధికి నేరడ గ్రామ యువత వాట్సప్ గ్రూప్ ద్వారా వసూలు చేసిన 30.087 వేల రూపాయల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి చెక్కును అందజేసినవారు నేరడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు గోగుల ఆదినారాయణ షేక్ దస్తగిరి పెరిక ప్రభాకర్ రాగం లింగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ ఎస్సీ సెల్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం కెరీర్ గైడెన్స్, ప్రజ్ఞ, సోషల్ మీడియా,డ్రగ్స్, అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెడికల్ కళాశాల ప్రొఫెసర్, మానసిక వైద్య నిపుణులుడా. ఏ. విశాల్హాజరయ్యారు. అనంతరం డాక్టర్ విశాల్ మాట్లాడుతూ టీనేజ్ వయసులో ఉన్నప్పుడు యువత మానసిక పరి పక్వత సరియైన విధంగా ఉ ండనప్పుడు మనిషి స్వభావం చెంచాలంగా ఉండటం వలన మొబైల్ఫోన్లకు,ఆల్కహాల్,సిగరెట్స్, సోషల్ మీడియలో తెలియని వారితో పరిచయాల లాంటి అలవాట్లకు బానిసై,ఆత్మహత్యలు చేసుకుని, విద్యార్థులు తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేయబడి, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డిగ్రీ స్థాయిలో ఉన్నప్పుడు మంచి, చేడులపై విచక్షణజ్ఞానాన్నిపెంపోధించుకోవాలని, ఇప్పటినుండి మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించుకుని, చెడు అంశాలపట్ల ఆకర్షితులు కాకుండా, మీరు సమాజానికి ఉ పయోగపడేవిధంగా ఉన్నత స్థాయిలో ఉండాలని కలలు కంటూ శ్రమించినప్పుడే మీ లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, కళాశాల యాజమాన్యంసత్యనారాయణ,ప్రిన్సిపాల్ అరుణ్,జీవన్ రావు, ఆచార్య బృందం విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/27/2024 7:10 PM Page 3



# దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు





### అభివృద్ధి కోసం దళితులు పోరాడాలి

### ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచిన దళితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని, దళితుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అన్నారు. గురువారం మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూస పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం జి నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు 55 లక్షల 33,000 మంది ఉన్నారని సమాజంలో ఆర్థిక సామాజిక రంగంలో అత్యంత వెనుకబడి ఉన్నారని ఆకలికి అవమానాలను భరిస్తున్నారని, వీరి అభివృద్ధికి పోరాడి సాధించిన చట్టాలు హామీలు అమలు చేయకుండా దళితులపై పాలకవర్గాలు వివక్ష చూపుతున్నారని వారు మండిపడ్డారు. పూసపెల్లి గ్రామంలో 35 దళిత కుటుంబాలు ఉంటే దళిత బంధు, మూడు ఎకరాల భూమి ఏ ఒక్కరికి రాలేదని, అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో రైతు భరోసా, బ్యాంకు రుణాలు ఇతర సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని శివారు పల్లె ఈ విధంగా ఉంటే జిల్లాలోని మిగతా దళితవాడలు పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయా హస్తం కింద దళిత కుటుంబానికి 12 లక్షలు, వ్యవసాయ కార్మికులకు ప్రతి ఏట 12000 రూపాయలు మున్సిపాలిటీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి పనుల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్, ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ,కలుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాలనీవాసులు నాగేల్లి వెంకన్న ,చెడుపాక ఉప్పలయ్య, ఆడెపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వరావు చిత్రపటానికి నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంభం నాగేశ్వరావు చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, కంభం వీరభద్రం ,వెచ్చ మంగపతి రావు ,ముత్తినేని వెంకటేశ్వరరావు , కంభం సత్యం,అంబటి ఖాదర్ ,దేవర శ్రీనివాసరావు, కందిమల్ల రామారావు, అనగాని ఎల్లయ్య, ఆంజనేయులు,మరీదు ఆంజనేయులు , కుటుంబ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలి



టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వై వి సభ వేదిక ప్రాంగణంలో చాకలి ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షులు మాచర్ల దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చాకలి ఎస్సీ సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పసునాది విజయ్, మన రజక సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల నవీన్,చిన్నగూడూరు మండలం జన సమితి కన్వీనర్ గాడిపల్లి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. చిట్యాల (చాకలి)ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమములు ప్రభుత్వము అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వానికి యావత్ తెలంగాణ రజకులము తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. భారత దేశములో ఇతర 18 రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో ఉన్నాము. తెలంగాణలోని రజకులను కూడా ఎస్.సి. జాబితాలో చేర్చవలసిందిగా మా యొక్క మనవి. దళితబంధువలె, రజకబంధును నిరుపేద రజక కుటుంబాలకు ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రి ని కోరుతున్నాము. రిజిస్ట్రేషన్ చేయించుకొన్న రజక సొసైటీలకు రూ||లు 10 లక్షల చొప్పున రుణాలు మంజూరి చేయవలసిందిగా మా యొక్క మనవి.ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయవలసిందిగా మా యొక్క మనవి. రజకుల అభివృద్ధి, వారి సంక్షేమం ఏర్పాటు చేయాలి. కార్యక్రమంలో పసునాది వెంకన్న, మాచర్ల సోమయ్య, రామచంద్రు , భిక్షం, లాలయ్య, మాచర్ల, నరసమ్మ సాయమ్మ, పసునాది, మంజుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం జిల్లా నాయకుడు పాలమాకుల భీమ్ సేన్ ఆధ్వర్యంలో గురువారం పదిమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం, భీమ్ సేన్ లు మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి,వారికి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు.

# ఫేక్ మ్యాపులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

### దళారుల చేతిలో నష్టపోకుండా చర్యలు చేపట్టండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




పట్టణంలో కొంతమంది గత 15 రోజులుగా ఫేక్ మ్యాపులను తయారు చేసి, దానిని సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్, ఎన్జీవో కే భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పట్టణంలోని రాజీవ్ నగర్, ఊరు మందమర్రి లోని చెరువు దగ్గర భారీ ఎత్తున పాఠశాలను నెలకొల్పారని, దాంతోపాటు చుట్టుపక్కల సైతం కొన్ని కుటుంబాలు నివసిస్తున్నాయని, కొంతమంది బిల్డర్ల కారణం చేత అక్కడ నివసించే కుటుంబాలకు సర్వే నెంబర్ లపై సరైన అవగాహన లేదని తెలిపారు. దీనిని అనుకూలంగా మార్చుకొని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలన్నీ చెరువు పరిధిలో ఉందంటూ ఫేక్ మ్యాప్ తయారు చేసి, కొంతమంది భయభ్రాంతులకు గురి చేస్తూ, డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాల విషయంలో ఫేక్ మ్యాప్ పెట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో గత 15 రోజుల ఇదే విధంగా జరుగుతుందని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలకు సంబంధించిన ఆధారాలతో వారికి వివరాలు తెలిపినప్పటికీ వారిలో ఎలాంటి మార్పులు లేదన్నారు. ఇటువంటి వారి వైఖరి వలన ఇక్కడున్న కుటుంబాలు మానసికంగా ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ చూపి, చెరువులో ఉన్న పాఠశాల చర్యలు తీసుకొని, మిగతా వారికి సంబంధించిన సర్వే నెంబర్లు, వాటికి సంబంధించిన ఆధారాలు తెలియజేసి, వారు ఏ విధంగా దళారుల చేతుల్లో నష్టపోకుండా వెంటనే స్పందించాలని కోరారు. కాగా పాఠశాల భవనం వ్యవహారంపై విద్యార్థులతో విలేకరుల సమావేశం నిర్వహించడం ఏమిటని పలువురు పాఠశాల యాజమాన్యం తీరును ప్రశ్నిస్తున్నారు. భవనానికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే పాఠశాల యజమాన్యం చూసుకోవాలి తప్ప, అందులో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ఎంతవరకు సమంజసమని, దీనిపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరారు.

# రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్టపై వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణంలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, ఆధిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటంలో పాల్గొన్న వారిలో చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) అగ్ర గన్యురాలని కొనియాడారు. హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీగా నామకరణం చేయడం తోపాటు ఐలమ్మ ముని మనవరాలికి రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలుగా నియమించడం హర్షనీయమని తెలుపుతూ వాకర్స్ అసోసియేషన్, తెలంగాణ ఉద్యమకారుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, కార్యదర్శి పుప్పిరెడ్డి రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు ఓజ్జల మనోహర్, నందిని ట్రేడర్స్ రెడ్డన్న, ఈ సత్యనారాయణ, పర్వతాలు యాదవ్, సోమన్న, అశోక్, టైలర్ శంకర్, శ్యాంసుందర్, ఎన్ శంకర్, విశ్వం, కె రామస్వామి, ఓడేటి కృష్ణారెడ్డి, మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





### బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ల ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని పెద్దబూద గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, బెల్లంపల్లిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచేందుకు, పట్టణంలో దొంగతనాలు, దోపిడీలకు తావు లేకుండా ఉండేందుకు పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణకు సౌకర్యార్థం సీసీ కెమెరాలు ఏర్పాటుకు చేసుకోవాలని, దీనికి పోలీసుల సహకారం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లిలో గంజాయి నిర్మూలన పోలీసులకు సమస్యగా మారిన పెద్ద సమస్య అని తెలిపారు. ఈసందర్భంగా గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా నార్కోటిక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన డాగ్స్ స్క్వాడ్ తో అనుమానితుల వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించమన్నారు. ఎవరు గంజాయి సేవించవద్దని, రవాణా చేయవద్దని, అదేవిధంగా గంజాయిని పండించవద్దని సూచించారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకొని , వారి కుటుంబాలను రోడ్డుపై పడవేయవద్దని కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ఏదైనా సమాచారం లభిస్తే వెంటనే పోలీసులు తెలియజేయాలని, ఇది అందరి బాధ్యత అని తెలిపారు. అదే విధంగా సైబర్ నేరాలు, డయల్ 100, షీ టీమ్, మోటార్ వాహనాల చట్టం, మంత్ర తంత్రాలు, మూఢనమ్మకాల గురించి, గుడుంబా గురించి, యువత చదువు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తనిఖీలలో 30 ద్విచక్ర వాహనాలు, 08 ఆటోలను, 9550 రూపాయల విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకొని, సీజ్ చేసి, ముగ్గురు పై కేసులు నమోదు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల ఎస్ఐ రమేష్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
27-09-2024



## ప్రభుత్వ వైద్యశాల, వైద్య కళాశాలలో శస్త్ర చికిత్సలు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ వైద్య కళాశాలలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ప్లే నెట్టమీ, గాల్బ్లాడర్ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు తరచూ రక్తం ఎక్కించడం మూలంగా శరీరంలో ఐరన్ ఓవర్ లోడ్ అయ్యి, అన్ని అవయవాలు జబ్బున పడతాయని, దానిలో భాగంగా వ్యాధిగ్రస్తులకు కడుపులో బల్ల పెరగడం(స్ప్లినట్టమ్) అదేవిధంగా గాల్బ్లాడర్ లో రాళ్లు ఏర్పడం వలన తరుచు విపరీతంగా కడుపునొప్పి రావడం, రక్తం తగ్గిపోవడం జరుగుతుందని వివరించారు. ఈ వ్యాధిగ్రస్తులకు ప్లే నెట్టమి, గాల్బ్లాడర్ శస్త్ర చికిత్స అవసరం ఉంటాయని, ఈ వ్యాధులు ఆరోగ్య శ్రీ లో కలవు అన్నారు. జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించేలా చొరవ చూపాలన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లాలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లు కృషి చేయాలని కోరారు.

## సిపిఎం నాయకుడు దేగల నరసయ్యకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ, సిఐటియు యూనియన్ లో నిరంతరంగా పనిచేసిన దేగల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం పట్టణంలో నరసయ్య భౌతికకాయానికి సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. నరసయ్య పార్థీవదేహానికి సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వి నర్సింహారావు ఎర్రజెండా కప్పి, జోహార్లు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ, దేగల నరసయ్య ఆశయాలను నెరవేర్చే విధంగా ఆచరణలోకి తీసుకొని సిపిఐ, సిఐటియు నాయకత్వం పనిచేస్తూ, నరసయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ, సిఐటియు నాయకులు రామగిరి రామస్వామి, ఎస్ వెంకట స్వామి, గోమాస ప్రకాష్, అల్వాల సంజీవ్, బొజ్జ కుమారస్వామి లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం మండలంలోని అందుగుల పేట, మామిడి గట్టు, ఆదిల్ పేట్, సారంగపల్లి గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానం, పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పారిశుద్ధ్య పనులలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశానుసారం స్వచ్ఛతా హి సేవ 2024, స్వభావ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వచ్ఛతా హి సేవ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయా పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సమీర్, సిస్టం మేనేజర్ శిరీష్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి శ్యాంబాబు, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, కేజిబివి ప్రిన్సిపాల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాన్సువాడ సిఐని సన్మానించిన జమ మస్జిద్ కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణ నూతన సి ఐ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిఐ శ్రీ మండలి అశోక్ నీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియ జేసిన బాన్సువాడ పట్టణ జామ మస్జిద్ కమిటీ సభ్యులు, పట్టణ మైనార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న కార్మిక సంఘాలు








టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

లాభాల వాటాపై కొన్ని సంఘాలు ఉద్యోగులను రెచ్చగొడుతూ, తప్పుదోవ పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, కేంద్ర కమిటీ కార్యదర్శి అక్బర్ అలీ లు ఆరోపించారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఉదయం మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచీలా సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు బ్రాంచ్ లలో సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తామని, పిట్ కమిటీ నాయకులు కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో బ్రాంచ్ నాయకత్వానికి తెలియపరచాలని సూచించారు. మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, లాభాల వాటాపై ఉద్యోగులకు వాస్తవాలు తెలిసేలా వాల్ పోస్టర్ల ద్వారా కార్మికులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా లాభాల వాటా ఒక్కొక్క మాస్టర్ కి ఎంత చెల్లిస్తారు, సర్ఫేస్, విభాగల వారికి ఎంత చెల్లిస్తారు తెలిపే విధివిధాలను త్వరలో ఖరారు చేస్తామని తెలిపారు. ఏఐటియుసి కార్మికుల మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని, వాస్తవాలు తెలువకుండా ఉద్యోగులను రెచ్చగొట్టడం సరైనది కాదన్నారు. కార్మికులు యూనియన్ పై నమ్మకంతో గుర్తింపు సంఘంగా అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు. అనంతరం ఏరియాలోని కేకే 5 గనికి చెందిన కొంతమంది ఉద్యోగులు యూనియన్లు చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం కేకే 5 గని మైనింగ్ స్టాఫ్ కార్మికుడు, సీనియర్ మైనింగ్ సర్దార్ బానోతు నాగేశ్వరరావు ను యూనియన్ ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. అదే విధంగా యూనియన్ కార్యాలయంలో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, లాభాల వాటాపై 2009 నుండి 2023-24 వరకు వాస్తవాలు, లాభాలను చార్ట్ ద్వారా కార్మికుల ముందు ఉంచడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంఘాలు పనికట్టుకొని ఏఐటీయూసీ ని విమర్శించడం సరైన కాదని, వారి మాటలను కార్మికులు నమ్మవద్దని కోరారు. లాభాల వాటా ఏఐటీయూసీ యూనియన్ సాధించిన హక్కు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, నాయకులు తిరుపతి గౌడ్, ఆర్నకొండ ఆంజనేయులు, వెంకటస్వామి, బానయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.

## లాభాల వాటాను సవరించాలి



బిఎంఎస్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముట్టడి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి కార్మికులకు గత ఆర్థిక సంవత్సరం వచ్చిన వాస్తవ లాభాలు నుండి కార్మికులకు 33 శాతం లాభాల వాటా చెల్లించాలని, ఆ విధంగా లాభాల వాటాను సవరించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)ఏరియా ఉపాధ్యక్షుడు దొనికైనా రమేష్ గౌడ్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ లు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో అవినీతి పేరుకుపోయిందని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాను సరిచేసి, వాస్తవ లాభలైన 4701 కోట్ల రూపాయల నుండి 33 శాతం అనగా సుమారు 1500 కోట్లు ఉద్యోగులకు అందజేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి కార్మికులకు ఆదాయ పన్నును మాఫీ చేయాలన్నారు. సీఎంపీఎఫ్ లో 1000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, దానిపై వెంటనే విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని, ప్రతి ఉద్యోగికి 250 గజాల స్థలం ఇవ్వాలన్నారు. అనంతరం ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టి వీరన్న, బిజెపి జైపూర్ మండల ఇంచార్జ్ మల్యాల రాజమల్లు, బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, యూనియన్ కాసీపేట 1 గని పిట్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్, కాసీపేట 2 గని పిట్ కార్యదర్శి అచ్చ ప్రదీప్ కుమార్, బిజెపి, బిఎంఎస్ నాయకులు కలవల రాము, కట్ల తిరుపతి, రాంటెంకి దుర్గరాజు, కొంతం రాజు, మునుమూరి రమేష్, తుపాకుల శ్రీనివాస్, శివ, మంద రజినీకాంత్, అశోక్ లు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలుకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతిన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సంఘం జిల్లా అధ్యక్షుడు సిరికొండ బోస్ ఎస్పీ బాలసుబ్రమణ్య చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ గొప్ప గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం అని, 45 వేలకు పైగా పాటలు పాడి, అందరినీ అలరించి, ప్రజల మనసులు గెలుచుకున్న గొప్ప గాయకుడని కొనియాడారు. ఆయన అనేక సందర్భాలలో మళ్ళీ జన్మంటూ ఉంటే గాయకుడిగా పుట్టాలంటూ ఆకాంక్షించారని తెలిపారు. అనంతరం పలువురు సంఘం ఆధ్వర్యంలో పలువురు గాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, గాయకులు, నిర్వాహకులు, భవాని, రజిత, జయమణి, పోలు సంపత్, సుధాకర్, గద్దల బానయ్య, కొండకూరి రాజు, కొమురయ్య, గురవయ్య, ఖాదర్ లు పాల్గొన్నారు.

## నూతన సీఐ మండలి అశోక్ ని సన్మానించిన ఏనుగు రవీందర్ రెడ్డి యువ సైన్యం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి బాన్సువాడ టౌన్ సీఐఅశోక్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ , కౌన్సిలర్ బాడీ శీను , వార్డ్ మెంబర్ లాయక్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబర్ సింగ్ , నియోజకవర్గ యువ నాయకుడు యూనుస్ , నరేష్ రాథోడ్ ,ఖాదర్ ,రహీమ్ ,అక్బర్ ,హంజత్ ఖాన్ ,ఇలియాస్ , ఇర్ఫానుమ్కర్షి ,తదితర ,నాయకులు పాల్గొన్న రు.

## వాస్తవ లాభాలపై 33 శాతం లాభాల వాటా చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో వచ్చిన వాస్తవ లాభాలైన 4701 కోట్ల రూపాయల వాస్తవ లాభాలపై సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల వాటా చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక సంఘం (టిబిజికేఎస్) కేంద్ర కమిటీ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టిబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ల ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న పోరాటంలో భాగంగా గురువారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జే రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరొకసారి లాభాల వాటాను పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాలను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి లకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కోల్ బెల్ట్ ప్రాంత కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చొరవ చూపి, వాస్తవ లాభాలపై సింగరేణి ఉద్యోగులకు 33 శాతం లాభాల వాటా చెల్లించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయంగా చిరు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదిగి కుటుంబ పోషణకు ఆసరా కావాలని పిలుపునిచ్చారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని, వారు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో మహిళలు ముందున్న సంగతి మరోసారి గుర్తు చేశారు. మహిళల అభివృద్ధికి ఎదుగుదలకు తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తోపాటు నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎర్వాల కృష్ణారెడ్డి, పోతుల బొగడ గోపాల్ రెడ్డి, పిట్ల శ్రీధర్, బానోత్ మోహన్ నా యక్, ఎజాజ్, దాసరి శ్రీనివాస్, నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, తోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/27/2024 7:10 PM Page 5



## ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం వారి ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగాబాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘ నాయకులతో కలిసి న్యూ వీక్లీ మార్కెట్లో గల చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి, ఆ వీరనారికి నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాసాని శేకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు,గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ గారు బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాడీ శీను, రజక సంఘంనాయకులు రాము,సాయిలు , మహేష్ ,వార్డ్ మెంబర్ లాయర్ , అంబర్ సింగ్ , యూనిస్ , ఖాదర్ , రహీం , అక్బర్ , అమ్జత్ ఖాన్ , ఇలియాస్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## చిన్న సొసైటీల నిర్వహణకు ఆర్థిక వనరులు పెంచుకోవాలి







### ఎన్డిసీసీబీ చైర్మన్ కుంట రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జాన్కంపేట్, జైతపూర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సర్వసభ్య సమావేశము గురువారం ఆయా సహకార సంఘాల అధ్యక్షుల అధ్యక్షతన కొనసాగింది. ఈమేరకు జాన్కంపేట్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఎన్డీసీసీబీ బ్యాంక్ అధ్యక్షుడు కుంట రమేష్, డైరెక్టర్లు గిర్దావర్ గంగారెడ్డి, శరత్ లు పాల్గొన్నారు.ఈసమావేశంలో 2023 -24 సంవత్సరానికి చెందిన జమ, ఖర్చులను, వ్యాపారాలను ఖాతాలను ఆయా కార్యదర్శిలు సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం జాన్కంపేట్ సొసైటీలో పలువురు రైతులు మాట్లాడుతూ...ఆదాయం ఎక్కువగా లేని చిన్నదైన జాన్కంపెట్ సొసైటీ లో వేతనాల భారం ఎక్కువైందని ఇలా అయితే సొసైటీ నష్టాల బారిన పడి మనుగడ లేకుండా పోతుందని అలాంటి పరిస్థితికి రాకుండా చూడాలన్నారు.దీనికి గాను సొసైటీ ఆదాయ వనరులు పెంచుకోవాలని, లేదా సిబ్బంది వేతనాలు డిసిసిబి ద్వారా చెల్లించాలని సూచించారు. అలాగే రుణమాఫీని అందరికి వర్తించే విధంగా చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎన్డిడీసీసీబీ ఛైర్మన్ కుంట రమేష్ మాట్లాడుతూ...ఈ సొసైటీ చిన్నదైనా నిలబడుతుందంటే అది రైతులు, పాలకుల కృషే అని అన్నారు. ప్రస్తుతం అసైన్డ్ భూములకు సైతం పంటరుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని పట్టపాసు పుస్తకాలను డీసీసీబీ బ్యాంకులో ఉంచి పంటరుణాలు పొందాలన్నారు.చిన్న సొసైటీ లు ఆర్థికంగా నిలబడాలంటే ప్రత్యమ్నాయ వనరులు పెంచుకొని జీతభత్యాల ు చెల్లించుకోవాలని సూచించారు. అనంతరం సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ మాట్లాడుతూ... ప్రస్తుతం సొసైటీ కి ఆర్థిక పరమైన వనరులు లేవని దీనిని అధిగమించడానికి సొసైటీ ద్వారా బియ్యం అమ్మకాలు ప్రారంభించామన్నారు. అలాగే తమకు సొసైటీ వద్ద ఖాళీ స్థలం ఉందని అందులో గోదాం నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ ను కోరారు. అలాగే సొసైటీ ద్వారా ఫెస్టిసైడ్స్ అమ్మకాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని దీనికి సహకరించాలని కోరారు. అంతేకాకుండా జాన్కంపెట్ లో డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ ను మంజూరు చేయించాలని కోరారు.అనంతరం ముఖ్య అతిథులను శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, జైతపూర్ సొసైటీ ఛైర్మన్ నారాయణ, వైస్ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు మాజీ చైర్మన్లు,మాజీ డైరెక్టర్లు , మాజీ ప్రజాప్రతినిధులు,సంఘ సభ్యులు , ఎడపల్లి ఏవో సిద్ది రామేశ్వర్, కార్యదర్శిలు గంగారెడ్డి,రాజారాం, సుభాష్, సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## మహిళా పోరాట శక్తికి ప్రతీక ఐలమ్మ

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మహిళా పోరాట శక్తికి ప్రతీక అని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి ఊపిరిపోసిన యోధురాలని గుర్తు చేశారు. ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం పుణికిపుచ్చుకోవాలనే భావనతో ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక.సంఘం జిల్లా అధ్యక్షుడు గూపన్పల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి ఫతేపూర్ నరేష్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నల్లగంటి శ్రీలత, రాష్ట్ర కార్యదర్శి చెప్యాల బిక్షపతి, సామాజిక కార్యకర్త బంగారు సాయిలు, బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి. రమేష్, సహాయ అభివృద్ధి అధికారులు పి. నర్సయ్య, సి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బారాస ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ బారాస పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గురువారం బి ఆర్ ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన మహిళ లాలో చాకలి ఐలమ్మ ముందు స్థానం లో ఉందీ అన్నారు,తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం అనే ఒక నినాదం తో ఉద్యమం నడిపించారన్నారు,ఈ కార్యక్రమంలో మోచి గణేష్, గౌస్, సాయిలు,రమేష్ యాదవ్, మహేష్, ఆటో మౌలా, రజక సంగం సబ్యులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## పోడు భూములు అప్పగించాలని ఎమ్మెల్యేకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

1975లో ఎస్సిలకు ఎడపల్లి మండలంలోని జాన్కంపెట్ గ్రామంలో సర్వే నెంబరు 758/అ లో పోడు భూములను ఎస్సి మాదిగలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం జరిగిందని,ఆభూములను బిఆరెస్ ప్రభుత్వం ఫారెస్ట్ భూములంటూ తమనుండి లాగేసుకొందని తమ భూములను తమకు ఇప్పించాలని కోరుతూ బాధిత రైతులు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 49సంవత్సరాల క్రితం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో సర్వే నెంబరు 758/అ లో జాన్కంపేట్ గ్రామానికి చెందిన భూములు లేని నిరుపేదలైన 18మంది ఎస్సి మాదిగలకు కేటాయించి ఒక్కొరికి 16గుంటల చొప్పున పట్టాలిచ్చిందని అన్నారు. అలాగే అందులో విద్యుత్తు సౌకర్యం కల్పించి బోర్ మోటర్లను ఏర్పాటు చేశారన్నారు.ఆభూముల్లో మొక్కజొన్న, పెసర్లు, మినుములు వంటి పంటలను పండిస్తున్నమని, గత 3 సంవత్సరాల క్రితం బిఆరెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారులు తాము వేసుకున్న పంటలను ధ్వంసం చేసి ఫారెస్ట్ భూములంటూ లాకొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.జీవనాధారం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అందజేసిన పట్టాభూమిని బిఆరెస్ ప్రభుత్వం తీసుకొని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిందని,ఫారెస్ట్ శాఖ కబ్జా చేసిన భూములను తమకు తిరిగి ఇప్పించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కోరారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు విజయ్ గౌడ్,దండోరా సంఘం అధ్యక్షులు ఎంబ మోహన్, జనరల్ సెక్రటరీ గద్ద సాయిలు, గంగాధర్, జింక లింగం, జనరల్ సెక్రటరీ ఆకారం సాయిలు,ఎస్సి మాదిగ దండోరా సంఘ నాయకులు, బాధిత రైతులు, తదితరులు ఉన్నారు.

## జీజీహెచ్‌లో నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలి



### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నగర కార్యదర్శి సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు అడిషనల్ పోలీస్ కమిషనర్ కోటేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలు తరచూ జరుగుతున్నట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. జీజీహెచ్ ఆరోగ్యశ్రీ విభాగంలో ఉద్యోగుల నిర్లక్ష్యంతో సుమారు 10 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు జీజీహెచ్ కు రాకపోవడంతో ఎన్నో రకాల వైద్య సేవలు, పరికరాలు రోగులకు అందకుండా పోయాయన్నారు. బాధ్యులైన సిబ్బందిపై జీజీహెచ్ అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. సరిపడా మందులు లేక, రోగులు ప్రైవేటు మెడికల్ షాపుల్లో మందులు కొనాల్సి వస్తుందన్నారు. రోగులకు, వారి అటెండర్ కు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. లక్షలాది రూపాయల నిధులు లెక్కల్లో చూపిస్తున్నా, అవి రోగులకు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలన్నారు. అడిషనల్ కమిషనర్ స్పందిస్తూ ఈ విషయంపై కమిషనర్ నేతృత్వంలో విచారణ జరుగుతుందనీ, తప్పకుండా చర్యలుంటాయని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




### యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిజామాబాద్ నగరంలో దాదాపు 500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్ధల నాగరాజు, పెద్ది సూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ దాదాపు ఎనిమిది వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, ఈ బకాయిలను విడుదల చేయాల్సిన చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరం అని అన్నారు. అదేవిధంగా గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, తాము అధికారంలోకి వస్తే విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసినాక విద్యారంగానికి ప్రాముఖ్యత ఇస్తామని చెప్పిన మాటలు కోటలు దాటాయి కానీ ఫలితంలో కనీసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కాలేజీ నుండి పీజీ స్థాయి కాలేజీ వరకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు దాదాపు 8 వేల కోట్లు ఉన్నాయని, ఈ బకాయిలను విడుదల చేయాల్సిన ప్రభుత్వం అనవసరపు పథకాలకు డబ్బు ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడి వేయడం ఎంతవరకు సమంజసమని అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజ్ స్థాయి నుంచి పీజీ స్థాయి కాలేజీ వరకు దాదాపు 350 కోట్ల పైనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని, ఈ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే రకంగా కృషి చేయాలని అదేవిధంగా విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరినీ ఏకం చేసి రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు చేస్తూ సెక్రటేరియట్ ముట్టడిని కూడా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, మారుతి, అభిషేక్, జిల్లా సహాయ కార్యదర్శులు వేణు రాజు, యుఎస్ఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శిలు సంతోష్, అజయ్, నవీన్, అభిషేక్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
27-09-2024


# మండలంలో అత్యధికంగా సొసైటీ రైతులకు రుణమాఫీ

**సొసైటీని బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా అడుగులు**

**సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఆరు నెలల్లో రూ.32 కోట్ల 33 లక్షల 16 వేల 326ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు రుణమాఫీ పంపిణీ చేయడం జరిగింద న్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ అందుబాటులో ఉందని, సొసైటీ ద్వారా డీఏపీ, ఎరువులను కొనుగోలు చేస్తే సొసైటీ బలోపేతం అవుతుందని, కొత్తగా రైతులందరికీ పంట రుణాలు అందించినట్లు తెలిపారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, పెండెం యాదగిరి, చాంప్లా నాయక్, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కలెక్టరేట్లో శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేబర్ కార్యాలయంలో నిజామాబాద్ ఇన్చార్జి డి సి ఎల్ యోహాను కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో శానిటేషన్ నిర్వకొరకు ఏజెన్సీ వాచల్య ఎంటర్ప్రైజెస్ ద్వార పద్దతిలో పని చేయంచుకోవడానికి నియమించుకున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గత 2 సంవత్సరాలుగా చట్ట ప్రకారం కనీస వేతనా లు చెల్లించటంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. అదేవిధంగా కార్మికులకు పిఎఫ్, ఈ ఎస్ ఐ అమలు జరపటంలో కూడ విబంధనలు పాటించటం లేదని, గుర్తింపు కార్డులు లేవని, కనీస వేతనాలు, పిఎఫ్, ఈ ఎస్ ఐ, అమలు జరపటంతో పాటు వారంతపు సెలవులను, పండగ సెలవులను అమలు జరపాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ కల్పించి ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలకానంద, నవనీత, లక్ష్మి, పద్మ, రమా, హేమా, సవిత, నర్సమ్మ, మీనా, ఆశ బాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో గొలుసు చోరీకి యత్నం..

**గొలుసు చోరీ చేస్తుండగా గుర్తించిన మహిళ..**

**ఇద్దరు మహిళలపై కేసు నమోదు..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో గంగవ్వ అనే మహిళ మెడలోంచి బంగారు గొలుసు చోరీ చేయడానికి యత్నించిన ఇద్దరు మహిళలపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బండపల్లికి చెందిన గంగవ్వ బంధువులతో కలిసి గురువారం పెళ్ళి సామాగ్రి కొనుగోలు చేయడానికి బోధన్ పట్టణానికి వచ్చి తిరిగి బాన్సువాడకు వెళుదామని అంబేద్కర్ చౌరస్తాలో గల బస్టాండ్లో బస్సు ఎక్కుతున్న సమయంలో వెనకాలే ఉన్న ఇద్దరు మహిళలు గంగవ్వ మెడలో నుండి బంగారు గొలుసును బ్లేడ్ తో కట్ చేస్తుండగా భాదితురాలు గమనించి వారి బంధువులతో కలిసి చోరీకి ప్రయత్నించిన ఇద్దరు మహిళలను పట్టుకుని పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారని తెలిపారు. గంగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల పరిధిలోని వివిధ పాఠశాల నుంచి ప్రమోషన్ పై ఇతర మండలాలకు వెళ్లిన వారిని మరియు గతంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసి ప్రస్తుతం రిటైర్ అయిన టువంటి ఉపాధ్యాయులను పిఆర్టి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, రెబ్బ శ్రీనివాసరావు , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అర్. బ్రహ్మారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అమృత్ కుమార్, డివి, హుస్సేన్, మండల మాజీ అధ్యక్షులు రహీముద్దీన్, రమణారావు , బాద్యులు సీతారామారావు,కృష్ణారావు బాబురావు, శ్రీనివాసరావు నాగేశ్వరరావు,నోబెల్,సురేష్, ప్రభాకర్,దుర్గారావు,వెంకన్న, బాబురావు మరియు చింతకాని మండల పిఆర్ టి యు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# చింతకానిలో రైతు కుటుంబ నిర్ధారణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల కేంద్రం చింతకానిలో రుణమాఫీ కొరకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతుల నిజ నిర్ధారణ కార్యక్రమం జరిగినది .గతంలో వారి గ్రామాల్లో నిర్వహించినప్పుడు లేని రైతులు ప్రస్తు తం చింతకాని మండల కేంద్రంలో నిర్ధారణ కార్యక్రమానికి హాజరవుతున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య, వివిధ క్లస్టర్ల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# హెచ్‌వన్ (ఐఎన్‌టియుసి), సిఐటియు యూనియన్ల ఉమ్మడి సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



వైద్య మరియు ఆరోగ్య శాఖలో ప్రవేశపెట్టిన ఫేస్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానాన్ని వ్యతిరేకిస్తూ హెచ్ వన్ (ఐఎన్టియుసి) సిఐటియు యూనియన్ల ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలలో ముఖ్యంగా సాంకేతికతతో కూడిన ఈ యొక్క హాజరు విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ మునుపటి విధానాన్ని కొనసాగించాలని వివిధ రకాల క్యాడర్లు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్తకంఠంతో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెచ్1 యూనియన్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు , సిఐటియు జిల్లా అధ్యక్షులు బి వేణుగోపాల్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కొండల్ , సందీప్ , నిర్మల జ్యోతి , జ్యోతి రత్న , కృష్ణవేణి , జానకి, శివ, మహేష్ నవనీత , జయమ్మ , సభ్యులు గీత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ కాంగ్రెస్ కార్యకర్త నారాయణకు ఎల్ఓసిని ఇప్పించిన ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి . గురువారం బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బి. నారాయణ కు ఆరోగ్య రీత్యా. నిమ్స్ హాస్పటల్ నందు ఆపరేషన్. కొరకు2 లక్షలా 50 వేల రూపాయల ఎల్ ఓ సి ఇప్పించి వారి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. వారి కుటుంబం తరపున ఏనుగు రవీందర్ రెడ్డి కి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ వెంకట్ రమణరావ్ .

# బాన్సువాడలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వ్యక్తినీ పట్టుకున్న పోలీసులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో గుట్కా దందా జోరుగా సాగుతుంది. అంబర్, జర్దా, గుట్కా, ప్యాకెట్లతో ఒక వ్యక్తి నీ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన వ్యక్తి గుట్కా, జరదా, ప్యాకెట్లు అమ్ముతూ ఉండగా పోలీసులు పట్టుకున్నారు. స్థానికంగా ఉన్న కొందరు నిలదీయగా గుట్కా, అంబార్ ,జరదా, మత్తు పదార్థాలు ప్యాకెట్లు అమ్ముతున్నట్లు గుర్తించారు. ఎక్కడ నుంచి తీసుకొస్తామని ప్రశ్నించగా బాన్సువాడ పట్టణంలోనే దొరుకుతున్నాయి, ఇక్కడనే అమ్ముతున్నా న అని భయం లేకుండా సమాధానం చెప్తున్నాడు. ఏదేచ్ఛగా గుట్కా దందా సాగుతుంది అని సమాచారం తెలుసుకొని స్థానికంగా పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ కి గుట్కా అమ్మే వ్యక్తిని, వాహనాన్ని బాన్సువాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# మండల విద్యాభివృద్ధి అధికారిగా కమ్మన సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల విద్యాభివృద్ధి అధికారిగా, కమ్మన సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. నిన్నటివరకు ,మండల విద్య అభివృద్ధి అధికారిగా బాధ్యయతలు చేపట్టిన రాజా గంగారెడ్డి, భిక్కనూర్ మండలానికి ఎంఇఒగా బదిలీపై వెల్లడముతో, నూతన ఎంఇఒ గా కమ్మన సత్య నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈయన మానిక్ బండార్ ఇన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహించుతున్నారు. గురువారం ఎంఇఒగా బాధ్యతలు చేపట్టాడము తో కమ్మనను, రాష్ట్రీయ ఉపధ్యాయ పండిత్ పరిషద్ అధ్యక్షులు మహమ్మద్ జమిలుల్లా, ప్రదాన కార్యదర్శి కెవి. రమణాచారి, ఉపాధ్యక్షులు బి. ప్రవీణ్ కుమార్,, సురేష్, ఆయనను ఘనంగా శాలవాతో, పూలమాలతో సన్మానించారు .

# జీవితంపై విరక్తితో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం, కొత్తబాది గ్రామపంచాయతీ పరిధిలోని సంతోష్ నగర్ తండాలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తబాది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ప్రమీల (40) కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతుంది. కాగా కొంతకాలంగా పాఠశాలకు వెళ్లడం లేదు. మానసికంగా కృంగిపోయి, జీవితంపై విరక్తి చెంది, ఆత్మహత్య చేసుకుని ఉంటుందని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. టి పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు మేరకు నల్గొండ జిల్లా మిత్రులకు మద్దతుగా, వారికి సంఘీభావం తెలుపుతూ గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. నల్గొండ జిల్లాలో పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నసుల్లాబాద్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో సహకార సంఘం 69వ మహాజనసభ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని కొత్తపల్లిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 69వ మహాజన సభను నిర్వహించారు. సహకార సంఘం అధ్యక్షుడు సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఏ క్లాస్ పూర్ లో గోడౌన్ నిర్మాణం, రైస్ మిల్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మించడం, నాణ్యమైన విత్తనాలను అందజేయడం, సహకార సంఘం ఆధ్వర్యంలో పెస్టిసైడ్స్ షాపులను ఓపెన్ చేసి తక్కువ ధరకు పెస్టిసైడ్లను అమ్మడం వంటి కార్యక్రమాలపై కమిటీ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గం ప్రతినిధులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# వీర నారీ చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య**




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో తాటికొండ సీతయ్య ఎక్స్. ఎంపీపీ, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొన్న వీర నారీ మణి చాకలి అవిలమ్మ. నిరుపేద రజక కుటుంబం లో జన్మించిన అవిలమ్మ విసునూరు దేశముఖ రామచేంద్రారెడ్డి చేస్తున్న దౌర్జన్యాన్ని ఎదిరించి పోరాడి న వీర వనిత.. ఆమె యొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేయాలి.. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్.. తునికి సాయిలు.. గోపగాని శ్రీనివాస్.. మల్లెపాక వెంకన్న. అంగోతు నరేష్. గుగులోతు విరోజీ. కుంట పెల్లి సుధాకర్, ఏగురి కిరణ్. హరినాయక్ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూని దొరల పాలనను ఎదురొడ్డిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతిని నిర్వహించారు. ఈమేరకు ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1919వ సంవత్సరంలో వరంగల్ జిల్లాలో పుట్టిన చిట్యాల చాకలి ఐలమ్మ నిమ్న జాతిలో ఆణిముత్యమని, రజాకర్ల పాలనలో వారి అరాచకాలపై ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత అని కొనియాడారు.అగ్ర కులాలను "దొర" అని పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడి, భూపోరాటం నిర్వహించిన గొప్ప పోరాట యోధురాలు అని అన్నారు.ఆమే చేపట్టిన భూ పోరాటం మొదలు సాయుధ పోరాటం వరకు సుమారు పదిలక్షల ఎకరాలను పంపిణీ చేసిన చేసి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ పోరాట ప్రతిమను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ముత్యం,కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్,ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్, సంఘం సభ్యులు మల్లెపూల సాయిలు,నాగయ్య,సాయిలు, బాబయ్య, నారాయణ, గంగా శేఖర్,రాజు,గోవుర్ హన్మాండ్లు,శంకర్, గోవుర్ సాయిలు,నరేందర్,చింటూ, భాస్కర్, సుదర్శన్, శేఖర్, లక్ష్మి, పద్మ, ఉమా, అనిత, లలిత, నర్సవ్వ, రేఖా, సాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
27-09-2024


## నూతన ఎంఈఓ సాయిలుకు సన్మానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి నూతన ఇంచార్జి మండల విద్యాధికారిగా సాయిలును నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనను ఎడపల్లి తెలుగు మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎడపల్లి తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సాయిలుకు ఎంఈఓగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులనును జారీ చేయగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందన తెలుపుతూ సన్మానం కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సాయిలు మాట్లాడుతూ..విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, క్రమశిక్షణను పెంపొందించడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పాఠశాలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని గురువారం గ్రామంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ బాల గంగాధర్ పాల్గొని ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక కులస్తులు, గ్రామ కార్యదర్శి సునీత రెడ్డి, కారోబార్ రెడ్డి దేవదాస్, విలేజ్ కమిటీ చైర్మన్ బంటు గంగాధర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, మాజీ సర్పంచ్ నానా పటేల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,ప్రకాష్ పటేల్,ఆవుల అంజి, దండు భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొలిపాక బాలరాజు, మల్లెపూల ప్రభాకర్, గంగాధర్, రాజు, సుధాకర్, సురేష్, నాగయ్య, ఉషయ్య, పోశెట్టి, బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐడిఓసి లో రేపు 'దిశా' సమావేశం

### నిజామాబాద్ ఆర్డిఓ సాయా గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ (దిశా) కమిటీ సమావేశం ఈ నెల 28న శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని డీఆర్డీఓ సాయాగౌడ్ తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వివిధ పనుల కోసం ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, వాటి వినియోగంపై సమీక్ష నిర్వహిస్తారని అన్నారు. కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని డీఆర్డీఓ కోరారు.

## ఐఎన్టీయూసీలో చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా చెందిన పలువురు ఐఎన్టీయూసీలో చేరారు. ఐఎన్టియుసి నాయకుడు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాల నాయకులు హైదరాబాదులోని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఈ శ్రీధర్, భాస్కర్ రెడ్డి, నర సింహ గౌడ్ కందువాలు కప్పి మార్కెట్ యార్డ్ క్లస్టర్ నాయకులు గ్యారంగుల కృష్ణ, వైయ స్సార్సీపి నాయకులు కాదేశి నవీన్, మున్సిపల్ యూనియన్ నాయకులు చావారి మారుతి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ మున్వర్ లను ఐఎన్టీయూసీ లోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతులకు అడ్డాగా ఎంపీడీఓ కార్యాలయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ప్రభుత్వ కార్యాలయాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దనే విచక్షణ కూడా మరిచారు. కొందరు ప్రబుద్దులు.రాత్రి వేళల్లో పర్యవేక్షణ లేకపోవడంతో తాగుబోతులు ఆకార్యాలయాన్ని తాము తాగడానికి అడ్డాగా మార్చుకున్నారు. వివరాలలోకి వెళితే ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు తాగి పడేసిన ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. చీకటి పడిందంటే చాలు ఆ కార్యాలయం ముందు మందుబాబులు వాలిపోయి మద్యం, గుట్కాలు సేవిస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ సీసాలు, గుట్కా ప్యాకెట్లతో దర్శనమిస్తుంది. ప్రక్కనే తహసీల్దార్ కార్యాలయం సైతం ఉంది.గురు వారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చిన సిబ్బంది, ప్రజలు కార్యాలయం ఆవరణలో ఖాళీ సీసాలను చూసి అవాక్కయ్యారు. పోలీస్ స్టేషన్ కు దగ్గరలో ఉన్న ప్రభుత్వ కార్యాలయం వద్ద ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక మిగతా గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని జనాలు చర్చించుకొంటున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు, పోలీసులు ఈ కార్యాలయాలపై నిఘా ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది కోరుతున్నారు.

## నవీపేట్ సొసైటీలో రైతు మహాజన సభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నవీపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం సొసైటీ అధ్యక్షుడు అబ్బన్న అధ్యక్షతన 62వ వార్షిక మహాజన సమావేశం జరిగింది. ఈ సమావేశములో పలు తీర్మానాలు చేశారు. సంఘంలో జరిగిన 62 వ వార్షిక నివేదిక ద్వారా 2023-2024 సంవత్సరంలో జరిగిన లావాదేవీలు, జమా ఖర్చులు లాభనష్టాల అంచన బడ్జెట్, అధ్యక్షులడు చదివి వినిపించగా సంఘ మహాజన సభ సభ్యులు సరియైనవని భావించి ఏకీభావించి తర్మానించారు. సంఘంలో పంట రుణాలు తీసుకున్న 800 సభ్యులకుగాను జి ఒ ప్రకారం రుణ మాఫీ అయిన 300 సభ్యులు రుణ మాఫీ అయినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రుణ మాఫీ కాని 500 సభ్యులకు ఎలాంటి షరతులు లేకుండా ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయలని సంఘ మహాజన సభ్యులు ఏకాగ్రీవంగా తీర్మనించారు. సంఘంలో పంటరుణాలు తీసుకున్న ఫతే నగర్ రైతులకు పట్టాపాస్ బుక్ లు లేనందున గతంలో మాదిరిగాన్నే పంటరుణాలు మాఫీ చేయ్యాలని అదికారుల దృష్టికి తెచ్చి, ప్రభుత్వం ద్వారా మాఫీ చెయ్యాలని అలాగే మరల పంటరుణాలు ఇవ్వాలని సంఘ మహజన సబ్బులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ప్రభుత్వం రైతులకు వడ్లకు 500 బోనస్ ఇస్తున్నందున రైతులు తమ ధాన్యాన్ని బయట అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మహాజన సభలో ఏకగ్రీవంగా తీర్మనించారు. ఈ కార్యక్రమంలోసొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, కార్యదర్శి మహేష్ గౌడ్, సొసైటీ సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో జమ్లం శివారులో తేనెటీగల దాడిలో సుమారు 19మందికి గాయాలయ్యాయి. బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై జమ్లం గ్రామ శివారులో గల దర్గా భక్తులు వంట చేసే క్రమంలో భక్తులపై తేనేటీగలు దాడి చేయడంతో 19మంది మహిళలకు, పురుషులకు తీవ్ర గాయలయ్యాయి. వెంటనే వారిని ఎడపల్లి మండల కేంద్రంలోని పిహెచ్సికి తరలించి చికిత్స అందజేశారు. వీరందరూ నిజామాబాద్ పట్టణానికి చెందిన వారు కాగా దర్గాలో పూజలు నిర్వహించేందుకు వచ్చి వంటలు చేసేందుకు కట్టెల పొయ్యికి నిప్పు పెట్టగా పొగకు అక్కడే చెట్టుపై గల తేనే తెట్టలో నుండి తేనెటీగలు ఒక్కసారిగా వారిపై దాడి చేశాయని,రక్షించుకునేందుకు పరుగెత్తగా గాయపరిచాయని వారు పేర్కొన్నారు.

## ఫీట్స్‌తో యువరైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఫీట్స్ తో యువరైతు మృతి చెందిన ఘటన వెలుగు చూసింది . మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లడి కల్లడి గ్రామానికి చెంది యువరైతు 26 సంవత్సరాల వయస్సు గల రంగం మహేష్ వ్యవసాయం చేస్తూ, చికెన్ షాప్ నిర్వహించేవాడు. ఎప్పుడిలాగే బుధవారం ఉదయం సెల్ ఫోన్ ఇంట్లో యుండగా, ఇంటినుండిచికెన్ షాప్ కు వెళ్ళివస్తానని రాత్రి వరకు ఇంటికి రాలేదు.రంగం నరేష్ అనే వ్యక్తి, గురువారం తన వ్యావసాయ పొలం వద్దకు వెల్లగా రంగం మహేష్ మామిడి చెట్టుక్రింద.పడి యుండడముతో మహేష్ కుటింబికులకు సమాచారం అందించాడు .కుటింబికులు వచ్చి చూసేసరికి మృతి చెంది యున్నాడని, మహేష్ కు ఫీట్స్ వ్యాధియున్నదని,దానితో మరణించియుండవచ్చని, మృతుని భార్య శరణ్య తెలిపింది.దీనితో శరణ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేయడుతున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకా నికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయ ంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదా రులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసులబాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్ ,మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్, ఎజాస్ బాన్సువాడ పట్టణ ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు,రజక సంఘాల ప్రతినిధులు,మహిళలు, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన మహంత్ అర్జున్



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరి ంచుకొని కాంగ్రెస్ యువజన నేత మహంత్ అర్జున్ కుమార్ గురువారం పట్టణంలో ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నేడే ఎడపల్లి మండల సర్వసభ్య సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్ తెలిపారు.ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మండల ప్రతేక్య అధికారి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ప్రారంభం కానున్నదని,ఈ సమావేశంలో విద్య, వ్యవసాయ, విద్యుత్తు, గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు మురుగునీరు శాఖ, పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ,నీటి పారుదలశాఖ, ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాల, పశు సంవర్ధక శాఖ, పౌర సరఫరాలు తదితర శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు హాజరుకావాలని కోరారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాల బాలికల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. నగరంలోని కంటేశ్వర్ లో గల పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జూనియర్ ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులను జట్లుగా విభజించి పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 4 నుంచి 6 వరకు కామారెడ్డిలో జరిగే 69వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ రాము, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, సంఘ బాధ్యులు మహేష్, సురేష్, జోష్ణ, భాగ్యలక్ష్మి, గీత, కార్తీక్, ఆనంద్, సాయి కుమార్, అనిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
27-09-2024


## బాస్కెట్బాల్ పోటీలను ప్రారంభించిన మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షుడు సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో భాగంగా గురువారం జరిగిన బాస్కెట్బాల్ పోటీలను నిజామాబాద్ నగర మాజీ మేయర్, నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ ప్రారంభించారు. స్థానిక డి.ఎస్.ఎ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా నాలుగవ రోజు బాలబాలికల బాస్కెట్బాల్ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాఠశాలల నుంచి బాల బాలికల విభాగంలో సుమారు 20 జట్లు పాల్గొన్నాయి. పాల్గొన్న జట్లను ధర్మపురి సంజయ్ పరిచయం చేసుకొని మ్యాచ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు డి. సాయిలు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ అమర్ వీర్ రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధి కె. వి. కిరణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు, ఉద్యోగులకు సేవకునిగా ఉంటా

మూడు దశాబ్దాలకు పైగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నా

ఆల్ఫోర్స్ లో చదివిన సుమారు 2లక్షల మంది ఆయా రంగంల్లో స్థిరపడి కనిపిస్తున్నారు

సలాం కొట్టడం కోసం కాదు... సేవా దృక్పథమే ప్రధాన లక్ష్యం

రాజకీయాల్లో విద్యావేత్తలకు అవకాశం ఇవ్వండి

ఈనెల 30 నుంచి అక్టోబర్ నా 6 లోపు పట్టబద్రులు నమోదు చేసుకోవాలి

మీడియా సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు సేవ చేసే సేవకునిగా అండగా ఉంటాను కానీ ఒక రాజకీయ నాయకునిగా స్వార్థ ప్రయోజనాల కోసం కాదని ఆల్ ఫోర్స్ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయన నిజామాబాద్ ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో చదువుకున్న మేధావులు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన నరేందర్ రెడ్డి చెప్పారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. విద్యావంతులు ఎన్నికల్లో గెలిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించగలరని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటన కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తానన్నారు. గత మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో అనుభవజ్ఞులైన తాను నిరంతరం యువత కోసం ఆలోచించే స్వభావం కలిగి ఉన్నానని తెలిపారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో సుమారు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడిన వారు పలుచోట్లలో కలుస్తుంటారని సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు ఉద్యోగులకు అన్ని రకాల వసతులతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల జారీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ప్రధానంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన తర్వాత అందరికీ సలాములు కొట్టే విధంగా కాకుండా తనను నమ్ముకుని ఓటు వేసి గెలిపించిన ఉద్యోగులకు నిరుద్యోగులకు సేవకునిగా ఉండడమే ప్రధాన లక్ష్యంగా పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. పట్టభద్రులందరు స్వచ్ఛందంగా ఓటు నమోదుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. పట్టభద్రుల వివిధ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఇందుకోసం గాను ఈ నెల 30 నుంచి అక్టోబర్ 6లోగా పట్టబద్రులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా, వివిధ సంఘాల రాష్ట్ర ప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర లను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయండి

- కనీస వేతనం రూ 24 వేలు ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్ర సంఘం సభ్యులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని గోపాలమిత్ర సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణను చంద్రుగొండ మండల గోపాలమిత్ర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గోపాల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకి వినతిపత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోపాలమిత్రకు కనీస వేతనం రూ 24 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. అలాగే పెండింగ్ వేతనాలను కూడా విడుదల చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్ర సంఘం సభ్యులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని. వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సంఘం సభ్యులు ఆకుల శ్రీనివాసు, ప్రశాంత్, సందీప్, రాము, సురేష్, వెంకటేశ్వర్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు గుంపులోకి వస్తే సమాచారం ఇవ్వాలి

కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ప్రతి ఒక్కరు విద్యపై మక్కువ పెంచుకోవాలి : ఎస్సై స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ





ప్రతి ఒక్కరూ విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని చంద్రుగొండ ఎస్సై జి స్వప్న అన్నారు. గురువారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ ప్రాంతానికి కొత్తవారు, అనుమానిత వ్యక్తులు, ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ఇక్కడ ఆశ్రయం కల్పించిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు కుటుంబ నియంత్రణ తప్పనిసరిగా పాటించాలన్నారు. ముగ్గురు పిల్లలు వద్దు, ఇద్దరు పిల్లలు ముద్దు, అనే నినాదం పాటించాలన్నారు. తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. నాగరికతకు దూరంగా ఉంచకుండా అందరితో పాటు సమాజంలో తమ పిల్లలు ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పోడు పేరుతో కొత్తగా అడవులను నరికితే ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించేది లేదన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న చిన్నారులందరికీ బిస్కెట్లు, చాక్లెట్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రైటర్ కోటి, కానిస్టేబుల్స్ రామ్ లాల్, సురేష్, గ్రామస్తులు బొర్రా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాధ్యత నాది ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- మహమ్మద్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



మహమ్మద్ నగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో మీ ఊరు మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సమస్యలన్నీ సానుకూలంగా విని ఆయా శాఖల అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మమ్మద్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు గ్రామస్తులకు తెలియజేశారు. ఈరోజు నుండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ముందుగా గ్రామానికి చేరుకోవడానికి బీటీ రోడ్డు సరిగా లేకపోవడంతో మొదటిగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో హెల్త్ సెంటర్ ప్రారంభించడానికి కూడా చర్యలు తీసుకుంటానన్నారు. అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిజిటల్ కార్డు ద్వారా పలు సమస్యలు పరిష్కారం కాబోతున్నాయని ఎవరూ కూడా ఆవేదన చెందాల్సిన అవసరం లేదన్నారు. అధికారులకు కూడా గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తమ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, విద్య, వైద్య, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, ఆర్ అండ్ బి, శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, గోవింద్ రెడ్డి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు హృదయ అవగాహన ర్యాలీ

గుండె జబ్బులపై అవగాహన లేమితోనే అధిక మరణాలు

డాక్టర్ పేర్ల హర్షతేజ

టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:






రాబోయే ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని... ఖమ్మం నగర ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ, వాకర్స్ సభ్యులు,ఎకో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పేర్ల వెంకటేశ్వర్లు హాస్పిటల్ నుండి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ నుండి స్తంభాద్రి హాస్పిటల్ వరకు హృదయ అవగాహన ర్యాలీ, మానవహారంగా నిర్వహించారు. అనంతరం స్తంబాద్రీ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన సభ నుద్దేశించి ప్రముఖ డాక్టర్లు పేర్ల హర్షతేజ, డాక్టర్ సుమన్, డాక్టర్ నందన్ లు మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం, బద్దకం వద్దు. ఆరోగ్యమే ముద్దు, పదిలం పదిలం మీ హృదయం పదిలం అన్నారు. గుండె జబ్బులపై పూర్తి అవగాహన లోపించడం ఆధునిక జీవన శైలి, జంక్ ఫుడ్ తినడం, ఉప్పు, ఒత్తిడి, అలసటకు, మధుమేహనికి లోనూ కావడం. వలన గుండె పై ప్రభావంతో అకాల మరణాలు కలుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను ప్రతి రోజులో కనీసం 30 నిమిషాలైన కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, ఎకో క్లబ్ సభ్యులు రాకం శ్యామ్ బాబు, దామోదర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, దుర్గేశ్, స్వామిరెడ్డి, అంబాల వెంకటేశ్వర్లు, మాటేటి రవి, శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నూతన ఎంఈఓగా మాముసూరి శ్రీధర్

పి.ఆర్.టీ.యు.టీ.ఎస్ వర్ధన్నపేట మండల పక్షాన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



పీ.ఆర్.టీ.యు.టీ.ఎస్. వర్ధన్నపేట మండల పక్షాన నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఎంఈఓ మాముసూరి శ్రీధర్ ని సన్మానించారు. ఈ సందర్భముగా పీ.ఆర్.టీ.యు. అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, కుమారస్వామి ఆధ్వర్యములో మండలములోని సీనియర్ సభ్యులు, కార్యవర్గసభ్యులు వారిని సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశములో అధ్యక్షులు మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ సమస్య సాధనలో అటు ఉపాధ్యాయులకు ఇటు విద్యార్థులకు సమన్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ.... ఎంఈఓగా తనను నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భముగా విధులనుండి వైదొలిగిన పూర్వపు ఎంఈఓ నోముల రంగయ్య, పీ.ఆర్.టీ.యు. వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన టీ.శ్రీనివాస రావు (ఎస్.ఎ.కట్ర్యాల) లను సన్మానించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

## మిషన్ భగీరథ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



హనుమకొండ జిల్లా ఐనవోలు, హసన్ పర్తి మండలాలలోని గ్రామాల యువకులకు ఐనవోలు మండల ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ మంచినీటి శిక్షణ గ్రామ సహాయకులకు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మంచినీటి చేతిపంపుల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో 51 మంది యువకులు పాల్గొని, శిక్షణ తీసుకున్నారు. అనంతరం శిక్షణలో భాగంగా యువకులకు పరీక్ష నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామాంజనేయులు మాట్లాడుతూ... మండలాలలో ఉన్న యువకులు ఈ నైపుణ్యత శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి.ఈ.ఈ ఆర్.రవీందర్ ఐనవోలు మండల ఏ.ఈ.కే. రవికుమార్, హసన్ పర్తి ఏ.ఈ.ఎ.అనిల్ చేతి పంపు మెకానిక్స్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు రక్షణ చట్టం 2005

## వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్‌గా ఎద్దు రాహుల్ నియామకం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 రాష్ట్ర కమిటీ రిక్రూట్మెంట్ ఇంచార్జ్, ఆర్టిఐ లైవ్ న్యూస్ సీఈవో చందమల్ల సుధాకర్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్‌గా ఎద్దు రాహుల్ ను నియమించడం జరిగింది. గతంలో వివిధ విద్యార్థి సంఘాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తూ, సామాజిక అవగాహన తో ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. విద్యార్థి సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరించడం జరిగింది. కావున రాష్ట్ర కమిటీ గుర్తించి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 లో నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎద్దు రాహుల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షులకు, అన్ని మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాచార హక్కు రక్ష చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా అవగాహన కల్పించడానికి సహాయ పడతానని తెలిపారు.

## కుటుంబాలతో ఆహార ప్రదర్శన



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి 42 డివిజన్ ఆదర్శకాలని అంగన్వాడీ కేంద్రంను సందర్శించి పోషణ మాసం సెప్టెంబర్ (2024) సందర్భంగా కుటుంబాలతో ఆహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ గుండు చందన హాజరై, మాట్లాడుతూ పిల్లలకు బయటి ఆహార పదార్థాలైన జింక్ ఫుడ్ మొదలగునవి ఇవ్వరాదని, ఇంటిలో తయారు చేసుకునే వివిధ రకాల వంటలు తల్లులే చేసి పెట్టాలని తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రంలో ఉడికించిన గుడ్డు, పాలతో పాటు భోజనం చేయాలని, అంగన్వాడి టీచర్లు ప్రీస్కూల్ కార్యక్రమాలు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధిగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం గర్భిణీల ఆహ్వానము, అన్న ప్రాసన కార్యక్రమం, భార్యాభర్తలచే వంటలు చేయించి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అనిత, జ్యోతి రాణి, వినీత, నజీమా, యశోద, ఏఎన్ఎం శారద, ఆయాలు యమునా, మమత, స్వరూప, రాజ్యలక్ష్మి, ఆశాలు, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ

### సీపీఎం మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ నగర్ పార్టీ ఆఫీసులో వీర వనిత చిట్యాల ఐలమ్మ చిత్ర పటానికీ నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం పార్టీ బాలా నగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ భూమి కోసం, భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నే వాడికి భూమి హక్కు కావాలని భూ పోరాటంలో మొట్ట మొదటిసారిగా పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు . ఇస్నూర్ రామచంద్ర రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చిట్యాల ఐలమ్మ ఈమెకు నివాళులర్పించడం అంటే భూస్వాములకు వ్యతిరేకంగా భూపాలన చేసి, 10 లక్షల భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచిన గొప్ప పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, దేశంలో గాని రాష్ట్రంలో గాని బడా కార్పొరేట్ పెట్టుబడిదారుల అరాచకాలకు వ్యతిరేకంగా పోవడం చేయడమే చిట్యాల ఐలమ్మకు నిజమైన నివాళి అని న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఉమెన్స్ కాలేజీకి వీరవనిత చిట్యాల ఎల్లమ్మ పేరు పెట్టడం అర్హనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా బాల్నగర్ మండల అధ్యక్షురాలు జి.సుగుణ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి కార్తీక్,లక్ష్మీ, వెంటమ్మా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ

### కేయూలో పి.డి.ఎస్.యు. భారీ విద్యార్థి ప్రదర్శన, 50 వసంతాల స్వర్ణోత్సవ సభ





టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్:

దేశ అభివృద్ధికి ప్రధాన ఆటంకంగా మారిన కులమత లింగ ఆర్థిక అసమానతలను కూకట్వేళ్లతో కదిలించివేసి దోపిడి పీడన అనుచవితి లేని సమానత్వ సమాజ స్థాపనకు నేటి విద్యార్థులు అంతా శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభ కామర్స్ సెమినార్ హాల్ లో జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ అధ్యక్షతన జరిగింది. దీనికంటే ముందు కేయూ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు మాట్లాడుతూ.... నేటి విద్యార్థి యువతలో ప్రగతిశీల భావాలు లోపించటం వలన విదేశీ పాశ్చాత్య సంస్కృతికి గురవుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం లాంటి దురలవాట్లకు గురై విలువైన నిండు జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు, సమాజానికి తీరని శోకాన్ని మిగిల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత 78 సంవత్సరాలుగా విద్యారంగంలో తీసుకు వస్తున్న సంస్కరణలు ఏవి కూడా దళిత, గిరిజన అట్టడుగు వర్గ పేదలకు ఉచిత నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించలేక పోయాయని తెలిపారు. కేయూ ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ దేశంలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వాల చిత్తశుద్ధి కొరవడటం వలన దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు, వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. శాస్త్రీయ వైఖరితో గత 50 ఏళ్లుగా విద్యారంగ సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎన్నో నిర్వహించిందని, విద్యార్థుల్లో సమాజంలో ప్రగతిశీల భావజాలాన్ని నింపి, భారత విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిందని గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, విద్య రంగంలో కొఠారి కమిషన్ సూచనలు ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీ పాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య, కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా, మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు. పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్ర నాయకులు ముల్క రవి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా నాయకులు వినయ్, వంశీ, హర్ష, రవి, రాజు, అజాహర్, కేయూ నాయకులు అశోక్, నరేష్, పృధ్వీరాజ్, అనూష, సంగీత, స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కొరవడటం వలన దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు. శాస్త్రీయ వైఖరితో గత 50 ఏళ్లుగా విద్యారంగ సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎన్నో నిర్వహించిందని, విద్యార్థుల్లో, సమాజంలో ప్రగతిశీల భాజాలాన్ని నింపి, భారత విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిందని గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, విద్య రంగంలో కొఠారి కమిషన్ సూచనలు ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీ పాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య, కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా, మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించే ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు. పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్ర నాయకులు ముల్క రవి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా నాయకులు వినయ్, వంశీ, హర్ష,రవి, రాజు, అజాహర్, కేయూ నాయకులు అశోక్, నరేష్ ,పృధ్వీరాజ్, అనూష ,సంగీత ,స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## లిఫ్ట్ ద్వారా మిడ్ మానేరు మల్లన్నసాగర్ రిజర్వాయర్ నీటి విడుదల

### గోదావరి జలాలతో తొణకిసలాడుతున్న గదమల్ల పెద్ద చెరువు

### వందలాది ఎకరాల వ్యవసాయ సాగుకు మోక్షం

### నిండనున్న ఊరాయపల్లి, గొల్లవానికుంట, సాదువేలు ఊర చెరువు, కాచారం గొలుసు చెరువులు

### గోదావరి జలాలతో నిండిన గంధమల్ల పెద్ద చెరువులో పూజలు చేసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### ఇరిగేషన్ సీనియర్ ఈ ఈ ఖుర్షీద్ కు శాలువా కప్పి సన్మానించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



గద్దమలచెరువు మత్తడి పై పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



గోదావరి జలాలతో పరవాళ్ళు తొక్కుతున్న గంధ మల్ల పెద్ద చెరువు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భూగర్భ జలాలను అభివృద్ధిపరిచి బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చడమే గాక సస్యశ్యామలం చేసేందుకు నైజం కాలంలో నిర్మించిన గందమల్ల పెద్ద చెరువులో మిడ్ మానేరు మల్లన్న సాగర్ గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా విడుదల చేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పరిధిలో ఉన్న గంధ మల్ల పెద్ద చెరువు నిండింది. పర్వాలు తొక్కుతుంది. ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నియోజకవర్గం ముఖ్య నాయకులు గంధ మల్ల చెరుకు చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. రద్దమల్ల చెరువుకు గోదావరి జిల్లాలో వచ్చేందుకు విశేషంగా కృషిచేసిన ఇరిగేషన్ శాఖ ఈ ఈ ఖుర్షీద్ కు శాలువా కప్పి పూలమాలతో చేరు ఉత్తంపైనే సన్మానం చేసి బీర్ల ఐలయ్య కష్టపడి పనిచేసే ఉద్యోగుల పట్ల అతనికున్న అభిమానం, గొప్పతనాన్ని చాటుకున్నారు. ఎటువంటి సాగునీటి సౌకర్యం లేని యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు గొట్టపు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. గంధ మల్ల పెద్ద చెరువు లో 1.4 తో టిఏంసిల సాగును ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడంతో భూగర్భ జలాల పెంపుతో పాటు, గొలుసు చెరువులను నింపేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఆలేరు నియోజకవర్గం లోని 50,000 వేల ఎకరాల సాగు నీరు మల్లన్న సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. అంతేగాక తుపాస్ పల్లి, నవాబుపేట రిజర్వాయర్ల ద్వారా చెరువుకు నీరు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అత్యంత నీటి నిల్వ సామర్థ్యం కలిగిఉన్న ఎత్తైన రిజర్వాయర్లలో మల్లన్న సాగర్ రిజర్వాయర్, ఎస్ ఆర్ ఎస్ పి రిజర్వాయర్లు. ఎత్తిపోతల పథకం ద్వారా కొండపోచమ్మ, గంధ మల్ల, తుపాస్ పల్లి రిజర్వాయర్లతో పాటు మిషన్ భగీరథకు భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా సాగు తాగునీటిని అందజేయనున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య వెంట ఎస్ ఈ వి శ్రీనివాస్, జగదేవ్ పూర్ ఈ ఈ రఘునాథ్, డి ఈ శైలేందర్, ఏఈలో, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ఆయా మండలాల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)..

అథారిటీ సహకారంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సక్రమంగా క్రీడా , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు వేయాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పలు కంపెనీలు సీఎస్ఆర్ ఫండ్స్ కింద ఐటిఐ ,పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాయనీ, గురుకులల్లో కూడా విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగుపర్చడానికి వారి సహకారం తీసుకుని మెరుగైన శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలనీ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి విద్యార్థి దశ నుంచే అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన గతంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ,మౌలిక సదుపాయాలు అమలుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి , గురుకులాల సెక్రటరీ సైదులు , బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు , ఎంబీసీ కార్పోరేషన్ ఎమ్‌డీ అలోక్ , జాయింట్ డైరెక్టర్ సంధ్య , కార్పోరేషన్ ఎమ్‌డీలు చంద్రశేఖర్ , ఇందిరా , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
27-09-2024


## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పోరాడితే పోయేదేమీ లేదు అంటూ తెగువ చూపిన చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత మహిళలు ముందుకు సాగాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి మూసాపేట్ లోని రజక సంఘం అధ్యక్షులు నోముల సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి ఐలమ్మ అంటూ కొనియాడారు రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి దారి కోటి లోని మహిళా కళాశాలకు ఆమె పేరు పెట్టడం మహిళల పట్ల ఉన్న గౌరవభావాన్ని తెలియజేస్తుందన్నారు. అనంతరం అక్కడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, వెంకటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, కర్కే పెంటయ్య , రఘు ,పుష్ప రెడ్డి, , నయీమ్, సతీష్ గౌడ్ ,చున్ను పాషా , సుధాకర్, ప్రకాష్, జమీర్ , షకీల్ ,అరుణ్, సచిన్, శివ చౌదరి , బచ్చుమల్లి సంధ్య, జోజమ్మ, కర్రమ్మ , తదితరులు పాల్గొన్నారు..

## నియోజక వర్గంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మత్తు పనులు చేపట్టాలి..

**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కృష్ణా రావు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజక వర్గంలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచినీళ్లు, డ్రైనేజీ , రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు , వాటర్ వర్క్స్ అధికారులతో కలసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజక వర్గంలో మొన్న వచ్చిన భారీ వర్షాల కారణంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నాయి. మంచినీటి పైప్ లైన్ సరిగా లేకపోవడం వల్ల నీళ్లు రావడం లేదని పిర్యాదులు అందాయని ఎమ్మెల్యే అన్నారు. అధికారులు అందరు రాబోయే పండుగలు దృష్టిలో పెట్టుకొని రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి వ్యవస్థ పనులు ముమ్మరం చేయాలన్నారు. అదే విధంగా నూతన రోడ్లు డ్రైనేజ్ మంచినీటి వ్యవస్థ వేయడానికి కావలసిన నిధుల కోసం అంచనాలను తయారు చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. బతుకమ్మ పండుగకు రంగదాముని చెరువు వద్ద కావలసిన ఏర్పాట్లను అధికారులు సమన్వయం చేసుకొని ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, ఇంజనీరింగ్ ఈఇ గోవర్ధన్, శ్రీనివాస్,డిఈలు శ్రీదేవి , శంకర్, ఏఈలు మరియు వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్ డీజిఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు...

## అస్సాం ముఖ్యమంత్రి డా. హిమంత బిశ్వ శర్మని కలసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జి.ఎచ్.ఎం.సి అధికారక అధ్యయన పర్యటనలో భాగంగా అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి కార్పొరేటర్లు, అధికారులు, అస్సాం రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రద్దు వెనుక కోట్ల భూ కుంభకోణం

ఫార్మాసిటీ రద్దు విషయంలో మాయ మాటలతో మభ్యపెట్టి, అనేక ఆర్థిక అవకతవకలకు, భూదందాలకు తెర లేపుతోందని విమర్శించారు. ఇదే హైదరాబాద్ ఫార్మాసిటీని పేరు మార్చి ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ సిటీ అని రకరకాల కొత్త పేర్లను తెరపైకి తెచ్చి అతి పెద్ద అవినీతి కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ స్కెచ్ వేసిందని మండిపడ్డారు. సర్కార్ చేస్తున్న ఈ మాయాజాలం రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయిందని కెటిఆర్ స్పష్టం చేశారు.

# త్వరలో యాదాద్రి జిల్లాకు హైడ్రా

**భువనగిరి నియోజకవర్గంలో కబ్జాలకు గురైన చెరువులు కుంటలలోని ఆక్రమణలను తొలగిస్తాం**

**రికార్డు ప్రకారం ప్రతి చెరువు, కుంట,నాలాల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ నిర్ణయిస్తాం**

**చెరువు శిఖం నాలా భూములలో నాలా ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న రెవెన్యూ అధికారులను గుర్తిస్తాం**

**ఇతరేతర మార్గాల ద్వారా భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్లను, రెవెన్యూ అధికారులపై విచారణ తప్పవు?**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విశ్వ నగరంగా రూపు దిద్దుకోబోతున్న హైదరాబాద్ కు కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో అయుపట్టు లాంటి కుంటలు, చెరువులు నాలాలు కబ్జాలకు గురి కావడంతో కనుమరు గౌతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం భువనగిరి నియోజక వర్గంలోని బిబి నగర్ మండలంలోని చెరువు, పునాది గాని కాల్వ పనులను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. బీబీనగర్ చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు బృహత్తర ప్రణాళికను సిద్ధం చేయనున్నానని ఆయన వెల్లడించారు. వందలాది ఎకరాలలో విస్తరించి ఉన్న చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలోఅనేక అవకతవకలు చోటు చేసుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అట్టి ప్రభుత్వ భూములను వెలికి తీసి భవిష్యత్ తరాలకు అందించనున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. షామీర్ పేట వాగు ద్వారా ప్రవహించే సాగునీరు దిగువ ప్రాంతంలోని పెద్ద పెద్ద గొలుసు చెరువులు, కుంటలను నింపుతూ మూసి నది వైపు ప్రవహిస్తుంది. షామీర్ పేట వాగు దిగువ భాగంలోని అనేక చెరువులలోని ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లలో కలిగిన ప్రభుత్వ భూములను సర్వే చేయించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించనున్నామని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అప్పటి నైజాం నవాబు భువనగిరి పెద్ద చెరువును సుమారు 240 ఎకరాలలో నిర్మించారు. రాష్ట్ర లేక్ ప్రొటెక్షన్ కమిటీ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ ఆదేశాల మేరకు 2016లో ప్రతి చెరువులు, కుంటలు, నాలాలను రెవెన్యూ అధికారులతో పాటు చిన్ననీటి పారుదల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, హెచ్ఎండిఏ అధికారులతో పాటు రేరా అధికారులు కలిసి ఆయా మండలాలలోని రెవిన్యూ రికార్డులను పరిశీలించి, చెరువుల,కుంటల పరుదులలో కలిగి ఉన్న శికం భూములు, ఎక్ ఫస్లా భూముల సర్వే నెంబర్లను సూచిస్తూ అందులో ఏవేవి ఎక్ ఫస్లా సాగుకు యోగ్యమైన సర్వే నెంబర్లల విస్తీర్ణాలను గుర్తించి ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్ పరిధిని నిర్ణయిస్తూ ఇప్పటికే జియో ట్యాగ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చెరువులో కలిగి ఉన్న విలువైన భూములపై కొల్లగొట్టేందుకు ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అంతేగాక ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా వెలిసిన వెంచర్లకు హెచ్ఎండి అధికారులు అనుమతించడం, భువనగిరి సబ్ రిజిస్టర్, రిజిస్ట్రేషన్ చేయడం, భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సహితం కాదని అన్నారు. భువనగిరి పరిధిలోని అమ్మకుంట, బైరవోనికుంట, తీనం చెరువు, యాదన్న చెరువు, నల్లకుంట, గచ్చిబావి కుంట, ఉప్పల కుంటలకు చెందిన భూములు కాలగర్భంలో కలిసిపోతున్నట్లు ఆరోపణలు వెల్లివిరుస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. భువనగిరి మండలంలో అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం 60 చెరువులు కుంటలు ఉన్నాయి, బీబీనగర్మండలం లో కలిగివున్న పెద్ద చెరువు 407 ఎకరాలలో విస్తరించి ఉంది, అదేవిధంగా ఇస్రాయేపల్లి కుంట 25 ఎకరాలలో, పడమటి సోమవారం చెరువు 162 ఎకరాలలో, రావుల కుంట 19 ఎకరాలలో, ఏపాలకుంట 35 ఎకరాలలో విస్తరించి ఉంది. రాఘవపూర్ చెరువు బొల్లెపల్లి కాల్వ 800 ఎకరాలు, బిబి సాహెబ్ చెరువు 283 ఎకరాలు, బర్లోని కుంట 88 ఎకరాలు, పిల్లోని కుంట 6 ఎకరాలు, రుద్రవల్లి ఆనికట్టు ఛానల్ మావిడి కుంట 25 ఎకరాలు, వెంకిర్యాల పెద్ద చెరువు 1011 ఎకరాలు, ఎధుల చెరువు 173 ఎకరాలలో విస్తరించిఉన్నాయి. అంతేగాక అదే మండలంలోని అన్నంపట్ల గ్రామ పరిధిలో కలిగి ఉన్న మూడు చెరువులలో 90 ఎకరాలు, బ్రాహ్మణ పెళ్లి పరిధిలో కలిగి ఉన్న మూడు చెరువులు 210 ఎకరాలలో విస్తరించి ఉన్నాయి. మగ్దూంపల్లి నాలా 43 ఎకరాలు, గొల్లగూడ ఎర్రకుంట 71 ఎకరాలు, రావి పహాడ్ షామీర్ పేట్ మాదారం శ్రీరామ్ సాగర్ చెరువు 66 ఎకరాలు, జంపల్లి చెరువు 84 ఎకరాలు, చిన్న రావులపల్లి చింతలచెరువులు 288 ఎకరాలలో విస్తరించి ఉన్నాయి. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక చెరువులు, కుంటల, నాలాల పరిధిలో వేలాది ఎకరాలు కలిగి ఉన్నాయన్నారు. పునాది గాని కాలువ పనులకు ప్రభుత్వం అతి త్వరలో నిధులు మంజూరు చేయనున్నదని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్త తో తెలిపారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి

**ఘన నివాళులర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ "దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు అని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, బీసీ నాయకులు మై బీసీ మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నివాళులు తెలియజేశారు..

## రాజీనామా చేయను, ఏ తప్పూ చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)..

డికె శివకుమార్ కూడా స్పష్టం చేశారు. కర్నాటకలో ప్రతిపక్ష బిజెపి సిద్ధరామయ్య రాజీనామా కోరుతూ బెంగళూరులో విధాన సౌధ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించింది.సిద్ధరామయ్య బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, 'నేను ఏ తప్పూ చేయలేదు కనుక రాజీనామా చేసే ప్రశ్నే లేదు. ఇవి (తనపై గల ఆరోపణలు) బిజెపి (కుట్ర)' అని అన్నారు. '(అప్పట్లో) ఎఫ్ఐఆర్ దాఖలైనందున గోధ్రాఘటనలో ప్రధాని (అప్పటి గుజరాత్ సిఎం నరేంద్ర మోడీ) రాజీనామా చేశారా? (హెచ్‌డి) కుమారస్వామి (జెడిఎస్ నేత) నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఉన్నారు, ఆయన బెయిల్‌పై ఉన్నారు, ఆయన రాజీనామా చేశారా?' అని ముఖ్యమంత్రి అడిగారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ సాయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి మూసాపేట్ లోని రజక సంఘం అధ్యక్షులు నోముల సుందర్, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి వారి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలు పూలమాలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొని ఘన నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి తెలంగాణ తల్లి రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శ వీరనారి అని కొనియాడారు, తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా కమిషన్ లో చాకలి ఐలమ్మ వారసురాలికి మహిళా కమిషన్ లో బాధ్యతలు ఇవ్వడం, అదేవిధంగా కోటి ఉమెన్స్ కాలేజ్ ని చాకలి ఐలమ్మ పేరు మీద నామకరణం చేయడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, అవినాష్, టింకు పైల్వాన్, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

ఆయన పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం లాభాలార్జించే ప్రభుత్వం కాదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నామని తేల్చిచెప్పారు. స్వాతంత్ర్య భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తీసుకున్న విప్లవాత్మక చర్యల ఫలితంగా సమాజంలో ఆకలి, కరువు చావులు లేవనీ, ప్రజల ఆయుష్షు పెరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజానికి అత్యంత అవసరమైన విద్య, వైద్యమే తమ ప్రాధాన్యతలని తేల్చి చెప్పారు. దుర్గాబారు దేశ్‌ముఖ్ ట్రస్టీ చైర్మెన్ ఎస్.వి.రావు వినతి మేరకు, ఇబ్రహీంపట్నంలో స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉస్మానియా యూనివర్సిటీలో స్థలం అప్పగింతకు సంబంధించిన విజ్ఞప్తిని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ క్యాన్సర్ సేవలు ఒక సంక్లిష్టమైన విషయమని తెలిపారు. క్యాన్సర్ బాధితులు ఆస్పత్రులకు ఆలస్యంగా వస్తుండటం సమస్యగా ఉందని తెలిపారు. దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాలన్నారు. క్యాన్సర్ రోగులకు సేవలందిం చేందుకు స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సెంటర్ ఏర్పాటుకు సహకరించిన దాతలను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండీ శ్రీధర్ పెద్దిరెడ్డి, దుర్గాబారు దేశ్ ముఖ్ ట్రస్టీ చైర్మెన్ ఎస్.వీ.రావు, మాజీ అధ్యక్షురాలు లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066